ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 5

జయశంకర్ భూపాలపల్లి

ములుగు

మంగళవారం 3 డిసెంబరు 2024





సర్కారు సొమ్ముతో.. మిల్లర్ల సోకు!

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో రూ.91.80కోట్ల సీఎంఆర్ స్వాహా

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని- మర పట్టి సివిల్ సప్లయాస్ శాఖకు బియ్యంగా అప్పగించాల్సి ఉంది. అయితే మిల్లర్లు దర్జాగా సీఎంఆర్‌ను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సీఎంఆర్‌లో రూ.91.80కోట్ల అవినీతి జరిగినట్టుగా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సైతం గుర్తించింది. అయితే అక్రమార్కులు క్రిమినల్ కేసులు పెట్టి, నోటీసులు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకొన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు అక్రమాలకు పాల్పడిన మిల్లర్లకు కొందరు ప్రజాప్రతినిధులు మద్దతుగా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. దీంతో కోర్టుల ద్వారా స్టే తెచ్చుకుని కోట్లు కొల్లగొట్టే పనిలో మిల్లర్లున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రూ.91.80కోట్ల సీఎంఆర్ స్వాహా చేశారు..

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)లో భారీ అక్రమాలు జరిగాయి. మిల్లర్లకు ప్రభుత్వం అప్పగించిన ధాన్యాన్ని మరాడించి పౌరసరఫరాల శాఖకు అప్పగించాల్సి ఉంటుంది. అయితే పౌరసరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మిల్లర్లు సీఎంఆర్ ఇవ్వకుండా.. మరాడించిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో అమ్మేసుకున్నారు. సీఎంఆర్ కోసం పలుమార్లు గడువులు విధించిన మిల్లర్లు స్పందించకపోవటంతో ఇటీవల విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 16 రైస్‌మిల్లులపై దాడులు నిర్వహించింది. దీంతో ప్రభుత్వ బియ్యంతో రేషన్ దందా చేసిన మిల్లర్ల బాగోతం వెలుగులోకి వచ్చింది. వరంగల్ జిల్లాలో నాలుగు మిల్లుల్లో రూ.12.43కోట్ల సీఎంఆర్‌ను పక్కదారి పట్టించినట్టుగా గుర్తించారు. సీఎంఆర్‌ను అమ్ముకున్న గీసుకొండ మండలం గొర్రెకుంటలోని జయ ఇండస్ట్రీస్, చెన్నారావుపేట మండలం అక్కల్‌చెదులోని లక్ష్మీగణపతి రైస్ మిల్, పాత ముగ్దంపురంలోని శ్రీవీరభద్రస్వామి రైస్‌మిల్, సంగెం మండలం పల్లారిగూడలోని శ్రీ మహాలక్ష్మి మోడ్రన్ రైస్ మిల్లులను డిఫాల్టర్‌గా గుర్తించారు. అలాగే హనుమకొండ జిల్లాలో రెండు మిల్లుల్లో రూ.7.30కోట్ల బియ్యాన్ని మిల్లర్లు దారి మళ్లించి సొమ్ము చేసుకున్నారు. ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలోని శ్రీబాలాజీ ఇండస్ట్రీస్, ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలోని నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్‌ల్లో సీఎంఆర్ అక్రమాలను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అలాగే అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో ఐదు మిల్లుల నుంచి రూ.54.80కోట్ల సీఎంఆర్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలించి.. ప్రభుత్వం సొమ్ముతో మిల్లర్లు కోట్లు దండుకున్నారు.

- ప్రభుత్వ బియ్యంతో మిల్లర్ల వ్యాపారం
- 16 రైస్‌మిల్లుల్లో సీఎంఆర్ అమ్ముకున్న వారిపై క్రిమినల్ కేసులు
- మిల్లర్లకు ఆర్‌ఆర్ యాక్టు కింద నోటీసులు ఇచ్చిన అధికారులు
- డిఫాల్టర్ల నుంచి రికవరీ చేయకుండా రెవెన్యూపై ఒత్తిళ్లు
- కోర్టుకెళ్లి ఉత్తర్వులు తెచ్చుకునేలా అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొందరు మిల్లర్లు సీఎంఆర్ ఇవ్వటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2023-24 సంవత్సరంలోని ఖరీఫ్‌లో 4,26,576 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఈ ధాన్యాన్ని మరాడించి 2,85,972 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి మిల్లర్లు ఇవ్వాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లర్లు అప్పగించారు. అలాగే యాసంగిలో 5,16,974 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. 3.30 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ఇచ్చినట్టుగా సమాచారం. మొత్తం 9,43,550 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మరాడించేందుకు (సీఎంఆర్) మిల్లర్లకు అప్పగించింది. మిల్లర్లు క్వింటా వడ్లకు 67కిలోల చొప్పున కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి. వడ్లను మరాడించినందుకు ప్రభుత్వం మిల్లర్లకు చార్జీలు చెల్లిస్తోంది. అయితే నిర్ణీత సమయంలో మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి బియ్యాన్ని అప్పగించాల్సి ఉన్నా మిల్లర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. సీఎంఆర్‌ను పక్కదారి పట్టించారు. ప్రభుత్వ బియ్యంతో మిల్లర్లు పైసా ఖర్చు లేకుండా దర్జాగా రూ.కోట్లల్లో వ్యాపారం చేసి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కురవి, మరిపెడ, కేసముద్రం, గూడూరు మండలాల్లో ఐదు మిల్లుల్లో భారీగా సీఎంఆర్ మింగేశారు. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 16 మిల్లుల నుంచి రూ.91.80కోట్ల విలువైన సీఎంఆర్‌ను అక్రమంగా మిల్లర్లు అమ్ముకున్నారు. దీంతో మిల్లర్లపై స్థానిక పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

నోటీసులతోనే సరి.. ఆర్‌ఆర్ యాక్ట్ ఏమాయె?

మిల్లర్లపై చర్యలకు అధికారులు వెనుకాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 16 మిల్లుల్లో రూ.91.80 కోట్ల బియ్యాన్ని పక్కదారి పట్టించినట్టుగా విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారు. దీంతో అక్రమాలకు పాల్పడిన మిల్లర్ల నుంచి మొత్తాన్ని రికవరీ చేసేందుకు ప్రభుత్వం రెవెన్యూ రికవరీ యాక్టును ప్రయోగించాలని సూచించింది. దీంతో రంగలోకి దిగిన సివిల్ సప్లయాస్, రెవెన్యూ శాఖ అధికారులు అక్రమాలకు పాల్పడిన మిల్లర్లకు ఆర్‌ఆర్ యాక్ట్ కింద నోటీసులు జారీ చేశారు. పెద్ద మొత్తంలో సీఎంఆర్ పక్కదారి పట్టడంతో అధికారులు మిల్లర్ల నుంచి రికవరీకి తీవ్ర ప్రయత్నాలు చేస్తారని భావించినా ఐదారు నెలలుగా నోటీసులు ఇచ్చిన మిల్లర్లపై ఎలాంటి చర్యలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పక్కదారి పట్టిన సీఎంఆర్ వివరాలు		
జిల్లా	డిఫాల్టర్ మిల్లులు	సీఎంఆర్ విలువ
వరంగల్	04	రూ.12.43 కోట్లు
హనుమకొండ	02	రూ.7.30 కోట్లు
మహబూబాబాద్	05	రూ.54.80 కోట్లు
భూపాలపల్లి	02	రూ.4.30 కోట్లు
ములుగు	02	రూ.7.30 కోట్లు
జనగామ	01	రూ.5.67 కోట్లు
మొత్తం	16	రూ.91.80 కోట్లు

మిగతా 7వ పేజీలో...

అసలేం జరిగింది?



ఎస్సై హరీశ్ మృతదేహం



ఎస్సై హరీశ్ (ఫైల్)

- కలవరం రేపుతున్న వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య
- రిసార్టులో సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని బలవన్మరణం
- ఘటనపై పలు అనుమానాలు
- వ్యక్తిగత అంశాలు కారణమై ఉండొచ్చన్న ఎస్పీ శబరీశ్
- ప్రేమ వ్యవహారం కూడా కావొచ్చని సర్వత్రా చర్చ

పేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి.. ప్రభుత్వ పాఠశాలలో చదివి.. నాలుగేళ్ల క్రితమే పోలీసు కొలువు కొట్టారు భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లికి రుద్రారపు హరీశ్ (29). తొలి పోస్టింగ్‌గా 2022లో పేరూరులో పనిచేసి.. ఇటీవలే వాజేడు పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐగా వచ్చారు. సోమవారం ఉదయం ఓ రిసార్టులో తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన అటు పోలీసు శాఖలోనూ.. ఇటు ప్రజల్లోనూ కలవరం రేపింది. అయితే ఆ యువ ఎస్ఐ బలవన్మరణం వెనుక బలమైన కారణాలున్నాయని, అవి వ్యక్తిగతమా? లేదంటే విధి నిర్వహణలో ఒత్తిళ్లా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఏం జరిగిందనే చర్చ జరుగుతోంది. వ్యక్తిగత కారణాల నేపథ్యంలోనే హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారని ఎస్పీ చెబుతుండగా.. ఘటన సమయంలో ఓ యువతి గదిలో ఉందని, ఆమె మృతదేహంపై పడి రోదిస్తున్న ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో ప్రేమ వ్యవహారమే కారణమై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిన్నవయసులోనే ఎస్ఐగా ఉద్యోగం సాధించిన హరీశ్ ఆత్మహత్యతో పోలీసు శాఖలోనూ.. స్వగ్రామంలోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

- వాజేడు

వివరాలు 6వ పేజీలో

పోస్టుమార్టంలో హైడ్రామా!

- మొదట ములుగుకు.. ఆతర్వాత ఏటూరునాగారానికి..
- మావోయిస్టుల మృతదేహాల తరలింపులో గందరగోళం
- ఎట్టకేలకు శవపరీక్షలు పూర్తి
- మార్చురీలోనే మృతదేహాలు..
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

వివరాలు 6లో

కలెక్టరేట్ ఎదుట గీతకార్మికుల నిరసన



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న గౌడసంఘం నాయకులు

ములుగు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గీత కార్మికులు నిరసనకు దిగారు. గౌడ జేఏసీ, గౌడ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరిగౌడ్ మాట్లాడుతూ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని, జిల్లాకేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న ఎక్స్‌గ్రేషియా పెంచాలని, గీతకార్మికులందరికీ సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. తాటిచెట్టు పై నుంచి పడి మరణించిన గీతకార్మికుడి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, గీత కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి బడ్జెట్‌లో రూ.5వేలకోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్, తెలంగాణ గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు ముసినపల్లి మొండయ్యగౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన భిక్షపతి, నాయకులు గుండెబోయిన సంతోష్, బుర్ర జనార్దన్, కత్తి మొగిలి, సాంబయ్య, పంజాల తిరుపతి, గడ్డమీది భాస్కర్, మోడం శంకర్, శ్రీనివాస్, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాకు షాక్



- రీచ్‌ల ఫైళ్లను చూసి ములుగు కలెక్టర్ సీరియస్
- డీఎల్ఎస్ఈ సమావేశంలో అధికారులపై ఆగ్రహం
- నిబంధనలు పాటించలేదని నిలదీత

(ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి)

ఏజెన్సీ ఏరియాలో ఇసుక దందాకు ములుగు కలెక్టర్ దివాకర చెక్ పెట్టారు. ఇటీవల ఏజెన్సీలోని రీచ్‌లను కైవసం చేసుకొనేందుకు సిండికేట్‌గా మారిన ఇసుక మాఫియా.. తాజాగా మరో 28 రీచ్‌ల్లో తవ్వకాలను చేపట్టేందుకు కలెక్టర్‌కు ఫైళ్లు పంపగా గత నెల 28 జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశమైంది. ఆ సమావేశంలో ఫైళ్లను నిశితంగా పరిశీలించిన కలెక్టర్ దివాకర సీరియస్ అయ్యారని తెలిసింది. ఈ రీచ్‌లకు సంబంధించి ఎక్కడెక్కడ నిర్ణీత ప్రమాణాలు, నిబంధనలు పాటించారో చూపించాలని జిల్లా గనుల శాఖ, టీజీఎండీసీ పీవోలను సూటిగా నిలదీయగా ఆ అధికారులు కంగుతిన్నట్లు సమాచారం.

ములుగు ఏజెన్సీ ప్రాంతంలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట మండలాల్లో గోదావరిపై ఇసుక తవ్వకాల కోసం కొంతకాలంగా రాజకీయ అండదండలు కలిగిన కొందరు కాంట్రాక్టర్లు ఆదివాసీల పేరిట బినామీ దరఖాస్తులు చేసి రీచ్‌లను చేజిక్కించుకునేందుకు స్కెచ్ వేశారు. దీనిపై 'ములుగులో ఇసుక సిండికేట్ దందా' శీర్షికన నవంబరు 9న వార్తా కథనాన్ని 'ఆంధ్రజ్యోతి' ప్రముఖంగా ప్రచురించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందించింది. ఇంటెలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగి ఈ వ్యవహారంపై కూపీ లాగినట్లు తెలుస్తోంది. ఈ సిండికేట్ దందా వెనుక అధికారులు, నేతల హస్తం ఉందని తేల్చి ముఖ్యమంత్రికి నివేదించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మిగిలిన 28 ఇసుక రీచ్‌లను కూడా చేజిక్కించుకునేందుకు బినామీ కాంట్రాక్టర్లు పావులు కదిపారు. అయితే.. మొదటి 30 ఫైళ్ల విషయంలోనే ప్రభుత్వం నుంచి మొట్టికాయలు పడటంతో ఈ దఫా కలెక్టర్ ప్రతి ఫైలునూ క్షుణ్ణంగా పరిశీలించి దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. సర్వే మొదలుకొని రీచ్‌ల గుర్తింపుదాకా నిబంధనలు పాటించారా.. లేదా? అనే విషయాన్ని ఆధారాలతో చూపించాలని గనులశాఖ ఏడీని కలెక్టర్ నిలదీసినట్లు తెలిసింది. ఈ హఠాత్పరిణామానికి కంగుతిన్న ఆ అధికారి ఎలాంటి సమాధానం చెప్పలేక అక్కడి నుంచి జారుకున్నట్లు తెలిసింది.

నిబంధనలు ఏం చెబుతున్నాయి?

ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక రీచ్‌లు కేటాయించాలంటే ముందుగా భూగర్భ జలవనరుల, గనుల శాఖ, రెవెన్యూ శాఖలు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాల్సి ఉంటుంది. ఇసుక పరిమాణం ఏ స్థాయిలో ఉంది.. ఎన్ని మీటర్ల లోతు వరకు వెలికితీయొచ్చు అనే వివరాలను రికార్డు చేస్తారు. ఆ తర్వాత దీనిపై ఏజెన్సీ ప్రాంతంలో పెసా చట్టానికి అనుగుణంగా గ్రామ సభలు నిర్వహించి సంబంధిత గ్రామాల ప్రజల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆదివాసీలు ఇసుక తవ్వకాలకు నిరాకరిస్తే వారి అభ్యంతరాలను రికార్డు చేయాల్సి ఉంటుంది. ఇవేమీ జరగకుండానే ఇసుక సిండికేట్ మాఫియా అధికారుల దన్నుతో తమకు నచ్చిన చోట సర్వేలు జరిపించుకొని ఆదివాసీల పేరిట బినామీ దరఖాస్తులు చేయించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇసుక కమిటీ చైర్మన్‌గా

మిగతా 8వ పేజీలో...

మెడికల్, నర్సింగ్ కళాశాలలను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం



మెడికల్, నర్సింగ్ కళాశాలల ప్రారంభంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్స్, అధికారులు

ములుగు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా హైదరాబాద్ నుంచి ఈ రెండు కళాశాలను ప్రారంభించారు. మెడికల్ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ టీఎస్.దివాకర, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బానోతు మోహన్‌లాల్, డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.సుధ, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి, వైద్య, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వెంటనే కావలెను
మంచి అనుభవం కల్గిన
STEWARDS, KITCHEN SUPERVISORS, FRONT OFFICE, HOUSE KEEPING, KST STAFF, SOUTH INDIAN TIFFINS, PANTRY CHEFFS
అర్జెంటుగా తమ బయో డేటాలను Ph: 9182056622కు వాట్సప్ ద్వారా పంపగలరు.
HOTEL THOUSAND PILLARS
Balasamudram Road, HANUMAKONDA

ఎమ్మెల్యేనైనా.. మీ సేవకుడినే..

- ఎమ్మెల్యే సత్యనారాయణరావు



మొగుళ్లపల్లిలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయినప్పటికీ తాను ప్రజల సేవకుడినేనని గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలో రూ. 26 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రంగాపురంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణం, మేదరమెట్లలో సీసీరోడ్లు, మొగుళ్లపల్లిలో పెద్దమ్మతల్లి ఆలయం ఆవరణలో సీసీ, పిడిసిల్లలో గ్రామపంచాయతీ భవనం, మెట్‌పల్లి -బంగ్లపల్లి, ఎల్లారెడ్డిపల్లి -గుడిపాడు, ఎల్లారెడ్డిపల్లి-ములుకలపల్లి గ్రామాల మధ్య హైలెవల్ వంతెన, పర్లపల్లి -ములుకలపల్లి, పెద్దకోమటిపల్లి- గణేష్‌పల్లి, కొరికిశాల- బద్దంపల్లి గ్రామాల మధ్య బీటీరోడ్ల నిర్మాణాలు, ఆకినపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. మొగుళ్లపల్లిలోని గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మొగుళ్లపల్లిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవసభలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, రైతుభరోసా కూడా ఇస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని దేవాలయాలను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుపోతున్నామని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా అప్పులపాలు చేసిందని, రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. త్వరలోనే ధరణి పోర్టల్ స్థానంలో భూమాతలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానంగా వ్యవసాయం, వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టిపెట్టి పెద్దపీట వేస్తున్నారని, కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి ఓర్వకనే అసత్య ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

మిల్లర్లపై ఎమ్మెల్యే ఆగ్రహం...

ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు మెట్‌పల్లి, మొట్లపల్లి రైతులు పలు ఫిర్యాదులు చేశారు. చిట్యాల మండలంలోని ఓ రైస్‌మిల్లుకు ధాన్యాన్ని పంపిస్తే క్వింటాల్‌కు 3 నుంచి 5 కిలోల వరకు తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని, దీంతో తాము విపరీతంగా మోసపోతున్నామని లిఖితపూర్వకంగా తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రైస్‌మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ సంబంధిత జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర సివిల్‌సప్లయ్ కమిషనర్ చౌహాన్‌కు ఫోన్ ద్వారా విషయాన్ని వివరించారు. రైతులను మోసం చేసి అన్యాయం చేస్తే మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ సునీత, మండల స్పెషలాఫీసర్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, చిట్యాల ఏఎంసీ చైర్మన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎమ్డీ.రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు కటంగూరి రామనర్సింహారెడ్డి, నడిగోటి రాము, దండ వెంకటేశ్వర్‌రెడ్డి, తక్కళ్లపల్లి రాజు, పోలేని లింగారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళవారం & శుక్రవారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs.220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232


సవితా జ్యోత్స్నను సన్మానిస్తున్న మెట్టు రవి

కెమిస్ట్రీ విభాగాధిపతిగా వాసుదేవారెడ్డి

కేయూ క్యాంపస్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం నూతన విభాగాధిపతిగా ప్రొఫెసర్ ఎస్.వాసుదేవారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు కెమిస్ట్రీ విభాగాధిపతిగా కొనసాగిన ప్రొఫెసర్ టి.సవితాజ్యోత్స్న నుంచి ప్రొఫెసర్ వాసుదేవారెడ్డి సోమవారం కెమిస్ట్రీ విభాగంలో బాధ్యతలు చేపట్టారు. కాగా ప్రొఫెసర్ టి. సవితా జ్యోత్స్నను విభాగంలో సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్సిటీల సీఐటీయూ అధ్యక్షుడు మెట్టు రవి, ఇతర ఉద్యోగ సంఘం నేతలు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఏడుగురు డీబార్

కేయూ క్యాంపస్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షల్లో సోమవారం మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన ఏడుగురు విద్యార్థులను తనిఖీ బృందాలు డీబార్ చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి తెలిపారు. డీబారైన వారిలో ఆదిలాబాద్ పరీక్షల కేంద్రాల్లో ఆరగురు, ఖమ్మంలో జిల్లాలో మరొకరు ఉన్నట్లు స్పష్టం చేశారు.

రాజనీతిశాస్త్ర విభాగాన్ని సందర్శించిన ఏసీపీ

కేయూ క్యాంపస్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర పూర్వ విద్యార్థి, అల్యూమినీ హనుమకొండ ఏసీపీ జితేందర్‌రెడ్డి సోమవారం కేయూ రాజనీతిశాస్త్ర విభాగాన్ని సందర్శించారు. రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాజనీతిశాస్త్ర విభాగ అభివృద్ధిపై చర్చించారు. ఇతర విభాగ అధ్యాపకులతోనూ మాట్లాడారు. రాజనీతిశాస్త్ర విభాగంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అల్యూమినీ హాల్ అభివృద్ధి పనులను పరిశీలించారు. హాల్‌కు ఏసీని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజనీతిశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య, సత్యనారాయణ, వడ్డెపల్లి నాగరాజు, డాక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్
మానుకోట జిల్లా కమిటీ ఎన్నిక


మురళీకృష్ణ


యాకూబ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ తెలిపారు. మహబూబాబాద్‌లో సోమవారం ఆయన నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే.యాకూబ్, ఉపాధ్యక్షులుగా ఎన్.స్వప్న, నామ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎ.నాగమల్లయ్య, కార్యదర్శులుగా డి.రమేష్, జి.భద్రునాయక్, జి.వివేక్, పి.మంజుల, ఇ.నర్సింహారావు, డి.హుస్సేన్, ఎన్.జనార్దనచారి, ఎం.మంజుల, ఇ.రమేష్, బి.హరి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా జి.సంజీవను ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి వ్యవహరించినట్లు సోమశేఖర్ పేర్కొన్నారు.

గురుకులం వద్ద బీఆర్ఎస్ నాయకుల ధర్నా

తొర్రూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు, అధికారులు అడ్డుకున్నారు. సోమవారం పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలోని సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులను పరిశీలించేందుకు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు పోలీసులను అడ్డుపెట్టుకుని లోనికి రాకుం డా అడ్డుకుంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోనికి అనుమతిం చకపోవడం సరికాదన్నారు. పాఠశాల గేట్‌లకు తాళం వేసి నిరంకుశంగా వ్యహరిస్తున్నారని, గురుకులాల్లో ఉన్న విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్బంధంతో గురుకులాలను సందర్శించనీయకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీసీ అంజయ్య, శ్రీనివాస రావు, ఎండీ అంకుష్, జనార్దన్ రాజు, జైసింగ్, శంకర్ తదితరులు ఉన్నారు.



సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
★ WGL, HNK నందు గల Show Rooms,Hospitals మరియు అపార్ట్‌మెంట్స్ నందు సెక్యూరిటీగార్డ్స్ వెంటనే కావలెను. జీతం : 10,000/- నుండి 15,000/- + ESI, EPF. సం॥ప్ర : 8978459111, 6309922608
AJW-457

షట్టర్ అమ్మబడును
★ వరంగల్ నగరంలోని కాశీబుగ్గ ప్రాంతంలో వివేకానంద జూనియర్ కళాశాల వెనుక భాగంలో H.No: 10-8-92 లోని ఒక భాగమైన 20 గజాల షట్టర్ అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 9885544990, 9866276839
AJW-199246

WANTED
★ ప్రముఖ ఆఫీస్‌లలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్ మరియు టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 8,000/- , 12,000/-. సం॥ప్ర॥ 8686688863.
AJW-199477

KUDA PLOTS FOR SALE
★ హన్మకొండకు అతి తక్కువలో KUDA LAYOUT ప్లాట్లు అమ్మబడును. ప్రారంభ ధర రూ॥ 8000/- నుండి 22000/- వరకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సం.ప్ర॥ సంజన సెల్ : 7287013905
AJW-199460

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

PROPERTY FOR SALE
★ కమర్షియల్ హాస్టల్ బిల్డింగ్ 100 మంది కెపాసిటీ కలిగినది అమ్మబడును. నెలకు 80000 Rent వస్తుంది G+1 388 sq yards opposite వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ, Near Mamnur Airport. Ph: 9701334268
AJH-33064

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు **రూ. 250/-** మాత్రమే. అదనపు లైనుకు **రూ. 45/-**

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

అసలేంజరిగింది?

- రిసార్టులో సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని బలవన్మరణం
- ఘటనపై పలు అనుమానాలు
- వ్యక్తిగత అంశాలు కారణమై ఉండొచ్చన్న ఎస్పీ శబరీశ్
- ప్రేమ వ్యవహారం కూడా కావొచ్చని సర్వత్రా చర్చ

కలవరం రేపుతున్న వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య

వాజేడు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఓ యువ ఎస్ఐ తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అటు పోలీసు శాఖలోనూ.. ఇటు ప్రజల్లోనూ కలవరం రేపింది. అయితే ఆ ఎస్ఐ బలవన్మరణానికి పాల్పలడం వెనుక బలమైన కారణాలున్నాయని, కానీ అవి వ్యక్తిగతమా? లేదంటే విధి నిర్వహణలో ఒత్తిళ్లా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఏం జరిగిందనే చర్చ విస్తృతంగా జరుగుతుండగా.. అది వ్యక్తిగత కారణాల నేపథ్యంలోనే జరిగిందని ఎస్పీ స్పష్టం చేస్తున్నారు. ములుగు జిల్లా వాజేడులో సోమవారం జరిగిన ఎస్సై రుద్రారపు హరీశ్ (29) ఆత్మహత్య సంచలనం రేపుతోంది. ఈ ఏడాది జూన్ 17న వాజేడు ఎస్సైగా విధుల్లో చేరిన హరీశ్ పూసూరు జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ ప్రైవేటు రిస్టారులో ఆత్మహత్య చేసుకున్నారు. రిసార్టు


రిసార్ట్‌లో ఎస్సై హరీష్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శబరీష్

సిబ్బంది ఇచ్చిన సమాచారంతో వెంకటాపురం సర్కిల్ సీఐ బండారి కుమార్, వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలం నుంచి క్లూస్ టీం అక్కడికి చేరుకొని ఆధారాలను సేకరించింది. అనంతరం ములుగు ఎస్పీ శబరీష్ రిసార్టుకు చేరుకొని గదిలో ఉన్న ఎస్సై మృతదేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు కారణాలను సీఐతో పాటు హరీశ్ మిత్రులను అడిగి తెలుసుకున్నారు. రిసార్టు సిబ్బందితో మాట్లాడి పలు వివరాలు రాబట్టారు. ఈ క్రమంలోనే ఆయన మీడియాతో మాట్లాడుతూ హరీశ్ ఆత్మహత్యకు వ్యక్తిగత విషయాలు కారణమై ఉండొచ్చని తెలిపారు. పని ఒత్తిడి కారణం కాదని, ఆయన వాజేడు స్టేషన్‌కు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. క్లూస్‌టీం బృందం రిసార్టు గదిని క్షుణంగా పరిశీలించిదన్నారు. వాజేడు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మిన్నంటిన రోదనలు

ఎస్సై హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారనే సమాచారం అందుకున్న తల్లిదండ్రులు మల్లికాంబ, రామన్నలతో పాటు మిగిలిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పూసూరు రిసార్టుకు చేరుకున్నారు. సంఘటన స్థలంలో హరీశ్ విగత జీవిగా పడి ఉండటాన్ని చూసి భోరున విలపించారు. హరీశ్‌ది భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి స్వస్థలం. తల్లిదండ్రులకు ముగ్గురు సంతానం కాగా హరీశ్ రెండో వాడు. అన్న కుమారస్వామి సీఎస్ఎఫ్ సీఐగా అసోం రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నారు. ఓ చెల్లి ఉండగా ఆమెకు వివాహం జరిపించారు. పేద కుటుంబంలో పుట్టిన హరీశ్ 2020లో ఎస్సైగా కొలువు సాధించారు. తొలుత 2022లో మండలంలోని పేరూరులో ఎస్సైగా విధులు నిర్వహించగా ఏడాది పాటు ఎస్పీకి అటాచ్ చేస్తూ వీఆర్‌లో ఉంచారు.

ఈ క్రమంలో ఈ ఏడాది జూన్ 17న వాజేడు ఎస్సైగా తిరిగి విధుల్లో చేరిన ఆయన ఇలా ఆత్మహత్య చేసుకోవడం మండలంలో విషాదం నెలకొంది. ఎస్ఐ ఆత్మహత్యకు చేసుకున్న విషయం తెలుసుకున్న ప్రజలు రిసార్టు ప్రాంతానికి భారీగా చేరుకున్నారు. రాజకీయ నాయకులు, సన్నిహితులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

అనుమానాలకు తావిస్తున్న యువతి ఫొటో

ఎస్సై ఆత్మహత్యకు కారణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న సమయంలో ఓయువతి ఎస్ఐ మృతదేహం పడి రోదిస్తున్న ఫొటో ఒకటి వైరల్ అవడం చర్చనీయాంశమైంది. ఎస్ఐ హరీశ్ ఆత్మహ త్య చేసుకున్న సమయంలో ఆ యువతి అక్కడే ఉందని, అసలు ఆమె ఎవరు ? ఎక్కడి నుంచి వచ్చింది ? అనేది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో హరీశ్ ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారం కూడా కారణమై ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. త్వరలోనే ఆయన మరో యువతితో పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు తెలుస్తున్న నేపథ్యంలో ఆ యువతి నుంచి ప్రేమ, పెళ్లి విషయమై ఒత్తిడి వచ్చిందని, దాంతోనే ఎస్ఐ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఎస్ఐ హరీశ్ ఆ యువ తితో ఆదివారం సాయంత్రమే రిసార్టుకు వచ్చారని, వారిద్దరి మధ్య ప్రేమ, పెళ్లి విషయంపై చర్చలు జరిగాయని, పెళ్లి విషయంతో ఆ యువతి ఒత్తిడి చేయటంతోనే ఆమె సోమవారం ఉదయం గది నుంచి బయటకు వెళ్లిన వెంటనే హరీశ్ తన రివాల్వర్‌తో కాల్చుకున్నాడని సమాచారం. ఆ శబ్దం విన్న ఉన్న యువతి రిసార్టు సిబ్బందితో లోపలికి వెళ్లి హరీశ్ మృతదేహంపై పడిరోదించినట్లు తెలుస్తోంది. స్థానికులు, స్నేహితులు మాత్రం హరీశ్ విధి నిర్వహణలో చురుగ్గా ఉంటాడని, ఉద్యోగం చేయడం తప్ప హరీశ్‌కు ఎవరితోనూ ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో సదరు యువతి అంశం తీవ్ర చర్చగా మారింది. ఇన్ని అనుమానాల మధ్య విష యంపై పోలీసులు గోప్యత పాటిస్తున్నారు.

పేదరికాన్ని జయించి పోలీసు కొలువు కొట్టిన హరీశ్
ఆత్మహత్యతో స్వగ్రామం వెంకటేశ్వరపల్లిలో విషాదం

రేగొండ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన హరీశ్ ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి పేదరికాన్ని జయించి పోలీసు కొలువు కొట్టాడు. చిన్నవయసులో కొలువు సాధించిన ఆనందం ఎంతో కాలం నిలవలేదు. తన సర్వీస్ రివాల్వర్‌తోనే కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన రుద్రారపు మల్లికాంబ, రామన్నకు తాము కష్టపడి తమ కుమారులిద్దరినీ ఉన్నతంగా చూడాలనే లక్ష్యంతో చదివించారు. ఈ క్రమంలో వారి చిన్న కుమారుడు హరీష్ 2020 బ్యాచ్‌లో సివిల్ ఎస్సైగా 24ఏళ్ల వయస్సులోనే ఉద్యోగం సాధించాడు. మొదటి పోస్టింగ్ పేరూరులో పని చేయగా.. రెండో పోస్టింగ్‌గా వాజేడులో చేస్తున్నారు. 10 రోజుల క్రితమే పెళ్లి నిశ్చయం చేసుకోగా ఇంతలోనే ఏమి జరిగిందో ఏమో కానీ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణం చెంది కన్నవారికి శోకాన్ని మిగిల్చాడు.

నాలుగేళ్ల క్రితం ఎస్సై ఉద్యోగానికి ఎంపికై వాజేడులో పనిచేస్తున్న హరీశ్ ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన స్వగ్రామంలో విషాదం అలుముకుంది. అయితే హరీష్ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, ఇందులో ఏదో కుట్ర ఉందని విచారణ చేసి దోషులను శిక్షించాలని ఆయన కుటుంబ సభ్యులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

పోలీస్ శాఖలో కలవరం!

- ప్రజలకు ధైర్యం చెప్పాల్సిన వారే తనువు చాలిస్తున్నారు..
- హరీశ్ ఆత్మహత్య ఘటనతో భయాందోళన

హనుమకొండ టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వారు ప్రజలకు రక్షణ కల్పిస్తూ.. ధైర్యం చెబుతూ.. అభాగ్యులకు అండగా ఉండే పోలీసుల్లో కొందరు చిన్న చిన్న కారణాలకే ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఎన్నో నెలలు కష్టపడి, పుస్తకాలతో కుస్తీ పట్టి చివరికి పోలీసు కొలువు కొట్టి ప్రజల రక్షణగా, అభాగ్యుల అండగా నిలుస్తామని ప్రమాణం చేసి విధుల్లో చేరుతున్నారు. కానీ విధుల్లోకి చేరాక సర్వీసులో ఉన్న ఒత్తిళ్లతో పాటు వ్యక్తిగత సమస్యలకు కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తద్వారా కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారు. కొంత కాలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పోలీస్‌శాఖలో అధికారులు, సిబ్బంది ఆత్మహత్యలు చేసుకొని మరణించడం పోలీస్‌శాఖను తీవ్రంగా కలవరపెడుతోంది.

కుటుంబ కలహాలే ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయా ?

ఉమ్మడి జిల్లాలో జరిగిన పోలీసుల ఆత్మహత్యలు అన్నీ కుటుంబ కలహాలతోనే జరిగినట్టుగా పోలీసులు విచారణలో వెల్లడైంది. వారు విధులు నిర్వర్తించే పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎంతో మంది భార్య, భర్తలు కుటుంబ సమస్యలతో వచ్చి న్యాయం చేయాలని వేడుకుంటే పరిష్కరించే పోలీస్ అధికారులు తమ సమస్యలను పరిష్కరించుకోవడంలో ఎందుకు ఒత్తిడికి గురవుతున్నారనేది అసలు సమస్య. ఆత్మహత్యలకు కుటుంబ కలహాలు ఒక్కటే కాదు.. చేయరాని పనులన్నీ చేసి చివరికి ముఖం చూయించుకోలేకా ఆత్మహత్యలకు పాల్పతుండొచ్చని కొంత మంది అభిప్రాయపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాల్లో పోలీసులు ఆత్మహత్యలు ఇలా..

- అక్టోబరు 13 వతేదీన మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్ రూమ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గూడబోయిన శ్రీనివాస్ తన దగ్గర ఉన్న తుపాకీతో కాల్చుకొని చనిపోయాడు.
- జనగాం టౌన్ ఎస్సై శ్రీనివాస్ భార్య స్వరూప రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా తీవ్ర ఒత్తిడికి గురైన శ్రీనివాస్ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయాడు. గతేడాది ఏప్రిల్ 6న జరిగిన ఈఘటన చర్చనీయాంశమైంది.
- మహబూబాబాద్ పీఎస్‌లో రైటర్‌గా పని చేసే మహిళా కానిస్టేబుల్ మౌలిక కుటుంబ కలహాల కారణంతో గతేడాది మార్చి 5న వరంగల్ పోచమ్మ మైదాన్‌లోని తన ఇంట్లో ఉరేసుకుని మరణించింది.
- భద్రాచలం జిల్లా అశ్వారావుపేట ఎస్సైగా పని చేస్తున్న వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేటకు చెందిన శ్రీరాముల శ్రీనువాస్ అధికారులు, సిబ్బంది వేధిస్తున్నారని ఈ ఏడాది జూన్ 30న పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ జూలై 7న తనువు చాలించాడు.
- తాజాగా ములుగు జిల్లా వాజేడు ఎస్సై తన వ్యక్తిగత సమస్యలకు కుంగిపోయి హోటల్‌లోని ఓ గదిలో సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ప్రాణాలు తీసుకున్నాడు.

పోలీసులపై నమ్మకాన్ని పెంచాలి
మానుకోట డీఎస్పీ తిరుపతిరావు

మహబూబాబాద్ రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని మానుకోట డీఎస్పీ ఎం.తిరుపతిరావు అన్నారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీసు శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ.. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందన్న నమ్మకాన్ని కలిగించాలన్నారు.

ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగా పోలీసులు పనిచేయాలన్నారు. పోలీసు శాఖ కీర్తిప్రతిష్ఠలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే అధికారుల నుంచి క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై దీపికరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

పోస్టుమార్టంలో హైడ్రామా!

- మొదట ములుగుకు.. ఆ తర్వాత ఏటూరునాగారానికి..
- మావోయిస్టుల మృతదేహాల తరలింపులో గందరగోళం
- ఎట్టకేలకు శవ పరీక్షలు పూర్తి
- మార్చురీలోనే మృతదేహాలు..
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు


రాత్రివేళ ట్రాక్టర్‌లో మృతదేహాల తరలింపు

ఏటూరునాగారం రూరల్, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : ఎన్‌కౌంటర్‌లో హతమైన మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా కొనసాగింది. ఆదివారం తెల్లవారుజామున చల్పాక అడవుల్లో గ్రేహౌండ్స్ పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా.. సంఘటనా స్థలానికి ఎస్పీ శబరీశ్ చేరుకోవడం వివరాలను సేకరించడంతో పాటు మృతదేహాల గుర్తింపు ప్రక్రియ మధ్యాహ్నం వరకు కొనసాగింది. ఆ తర్వాత పంచనామా నిమిత్తం నలుగురు తహసీల్దార్లు సంఘటన స్థలానికి కాలినడకన చేరుకున్నారు. ఏడుగురు మృతదేహాలకు పంచనామా నిర్వహించారు. ఆలస్యంగా ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం మృతదేహాలను ట్రాక్టర్ల ద్వారా ఏటూరునాగారం వైద్యశాలకు తరలించి అక్కడి నుంచి అంబులెన్స్‌లో ములుగు జిల్లా కేంద్రానికి తరలించేందుకు పోలీసులు కార్యాచరణను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి మృతదేహాలను ట్రాక్టర్ ద్వారా సామాజిక ఆస్పత్రికి చేర్చగా.. వైద్యశాల వద్ద అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో అదే ట్రాక్టర్‌లో ములుగు జిల్లా కేంద్రానికి తరలించసాగారు. ఈ క్రమంలో పస్రా వద్దకు చేరుకున్న క్రమంలో ట్రాక్టర్‌ను అక్కడ ఆపి మళ్లీ ఏటూరునాగారం పంపారు. పస్రా నుంచి బయల్దేరిన ట్రాక్టర్ ఏటూరునాగారం చేరుకోడానికి అర్ధరాత్రి అయ్యింది. మొదట ములుగు అనుకొని సగం దూరం వెళ్లాక మళ్లీ ఏటూరునాగారానికి ఎందుకు తరలించారో పోలీసులకు కూడా స్పష్టత నివ్వలేదు. జిల్లా కేంద్రంలో మృతదేహాలను ఉంచితే ప్రజాసంఘాలు, మానవహక్కుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమయ్యే అవకాశాలున్నట్లు నిఘా వర్గాలిచ్చిన సమాచారం తో ఏటూరునాగారంలోనే మృతదేహాలను ఉంచినట్టు తెలుస్తోంది. కాగా ఏటూరునాగారం చేరుకునేందుకు ప్రజాసంఘాలు, మానవ హక్కుల సంఘాల నాయకులు ప్రయత్నించడంతో వారిని మల్లంపల్లిలో అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రజాసంఘాల నాయకులు చల్పాక ఎన్‌కౌంటర్ బూటకమని తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ప్రజా సంఘాలు, మానవ హక్కుల నాయకులు మృతదేహాలను పరిశీలిస్తే నిజాలు బయటికొస్తాయనే ఉద్దేశంతోనే ప్రజా సంఘాలపై పోలీసులు నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

కేఎంసీ ఫోరెన్సిక్ బృందం ఆధ్వర్యంలో శవ పరీక్ష

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎన్‌కౌంటర్ మృతులకు సోమవారం పోస్టుమార్టం జరిగింది. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇల్లందు-నర్సంపేట ఏరియా కార్యదర్శి కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న, ఏటూరునాగారం- మహదేవపూర్ డివిజన్ కార్యదర్శి ఏగోలాపు మల్లయ్య, అలియాస్ మధు, ఏరియా కమిటీ సభ్యులు ముస్సాకి దేవాల్, ముస్సాకి జమున, పార్టీ సభ్యులు జైసింగ్, కిషోర్, కామేష్ మృతదేహాలకు సోమవారం ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలోని కాకతీయ మెడికల్ కళాశాల ఫోరెన్సిక్ బృందం పోస్టుమార్టం నిర్వహించింది.

ఏడుగురి మృతదేహాల పోస్టుమార్టానికి సుమారుగా 8 గంటల సమయం పట్టింది. అయితే ప్రజా సంఘాలు ఎన్‌కౌంటర్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతో కోర్టు విచారణ మంగళవారానికి వాయిదా వేసింది. కోర్టు తీర్పు వెలువడే వరకు మృతదేహాలను బంధువులకు అప్పగించొద్దని కోర్టు తెలపడంతో సామాజిక ఆస్పత్రిలో మృతదేహాలను పోలీసులు భద్రపరిచారు. ఈ క్రమంలో ఆ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలో తీసుకున్నారు. ఆస్పత్రి చుట్టూ ఆంక్షలు విధించారు. ఏటూరునాగారం- తుపాకులగూడెం ప్రధాన రహదారిపై పోలీసులు భారీగా మోహరించి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మృతుల బంధువులను, కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులను కూడా వైద్యశాల పరిసరాల్లోకి అనుమతించలేదు. ఈ క్రమంలో ట్రైనీ ఐపీఎస్‌లు చిత్రరంజన్ మౌనిక, చైతన్య ఏటూరునాగారం ఆస్పత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. వారికి పోలీసులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలను తెలిపారు.


వైద్యశాలకు చేరిన కాకతీయ మెడికల్ కాలేజీ ఫోరెనిక్స్ బృందం

విషమిచ్చి చిత్రహింసలు పెట్టి చంపారంటున్న బంధువులు

చల్పాక అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ ముమ్మాటికి బూటకమేనని, విషమిచ్చి చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారని మృతుల బంధువులు ఆరోపించారు. సోమవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను తీసుకెళ్లేందుకు ఏటూరు నాగారం ఆస్పత్రికి చేరుకున్న ఈగోలాపు మల్లయ్య అలియాస్ మధు భార్యతో పాటు అతడి అన్న పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని చూసేందుకు కూడా తమకు అనుమతివ్వలేదని, కర్కషంగా వ్యవహరించారని మండిపడ్డారు.

నా భర్తను చిత్రహింసలు పెట్టి చంపారు



ఏగోలాపు మీనా (మధు భార్య)

ఇది పచ్చి బూటకపు ఎన్‌కౌంటరే. అన్నంలో విషం పెట్టి చిత్రహింసలకు గురిచేసి చంపారు. మహిళా మావోయిస్టు బట్టలు చింపి చేయి లేకుండా చేశారు. మిగతా మావోయిస్టుల ముఖంపై ఏవో కెమికల్స్ రాశారు. కాళ్లు చేతులు విరిచి చంపారు. ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్నా మృతదేహాలను పోలీసులు చూపించలేదు. నా భర్తను చిత్రహింసలు పెట్టి పోలీసులు కాల్చి చంపారు. కోర్టులో పౌర హక్కుల సంఘం ద్వారా కేసు వేశాం. మాకు న్యాయం కావాలి.

పోలీసులకు మానవత్వం లేదా ?



ఏగోలాపు రాజయ్య (మధు సోదరుడు)

పోలీసులకు మానవత్వం లేదా? మనుషులు కాదా.. ఇంత కర్కషంగా వ్యవహరించడమేమిటి? మనం ఏ రాజ్యంలో బతుకుతున్నాం. మా తమ్ముడిని చిత్రహింసలు పెట్టి కొట్టి చంపారు. ఒంటినిండా గాయాలే ఉన్నాయి. కొట్టి చంపారని ఇట్టే తెలుస్తోంది. కాల్పులు జరిగితే గాయాలెందుకు అవుతాయి? శరీరంపై ఒక్క తూటా గాయం కూడా లేదు. 17 ఏళ్ల క్రితం మా తమ్ముడు మల్లయ్య ఇంటి నుంచి వెళ్లాడు. చివరిసారిగా ఇపుడే చూస్తున్నాం. అమ్మ, నాన్న చనిపోయిన కూడా ఇంటికి రాలేదు.

ఇవి ప్రభుత్వ హత్యలే..



బొప్పుడి అంజమ్మ, అమరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బూటకపు ఎన్‌కౌంటర్లు పెరిగాయి. చల్పాక ఎన్‌కౌంటర్ ముమ్మాటికీ బూటకమే. ప్రజాస్వామిక తెలంగాణ, ప్రజాస్వామిక పునరుద్ధరణనని అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఏడుగురిని గురిని బూటకపు ఎన్‌కౌంటర్ ద్వారా హతమార్చారు. ఈ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలి.

ఆత్మ విశ్వాసమే జీవితాన్ని గెలిపించింది

అవహేళనలను అధిగమించిన రాజు

పుట్టుకతోనే ఒక కన్ను పూర్తిగా కనిపించదు.. అప్పటి వరకు ఆసరాగా ఉన్న మరో కన్ను పూర్తిగా మసకబారింది. చూపును కోల్పోయింది. బాల్యాన్ని చీకటి కమ్మేసింది. జీవిత వెలుగులు ఆరిపోయాయి. చిన్ని గుండె తట్టుకోలేక పోయింది. ముగ్గురు ఆడపిల్లల తరువాత పుట్టిన కొడుకు. అతని జీవితం అంధకారమైంది. తల్లిదండ్రులు గుండెలవిసేలా ఏడ్చారు. వైద్యం కోసం వ్యవసాయ భూమిని సైతం తల్లిదండ్రులు అమ్మేశారు. అయినా ఫలితం లేదని వైద్యులు చెప్పడంతో ఆ తల్లిదండ్రులు ఇక ఎప్పటికీ చూడలేను అనుకున్న ఆ పిల్లాడి హృదయం....కళ్లు కన్నీటినే మిగిల్చాయి అంటూ రోధించింది. ఆ చిన్నోడు చీకటైన జీవితాన్ని వెలుగు మయం చేసుకోవాలని హైదరాబాద్‌లోని దార్‌షాబా బ్లైండ్ స్కూల్‌లో చేరాడు. అక్కడి నుంచి వెలుగు దిశగా సాగిన ఆ పిల్లాడే కుంటా రాజు... హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలోని ఆడిట్ కార్యాలయంలో సీనియర్ ఆడిటర్‌గా పని చేస్తున్నాడు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజు విజయగాథ గురించి కథనం..

- హనుమకొండ సిటీ (ఆంధ్రజ్యోతి)



కుంట రాజు, సీనియర్ ఆడిటర్

స్టేషన్ ఘన్‌పూర్ ఇప్పగూడేనికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జ న్మించిన కుంట రాజుకు ముగ్గు రు అక్కలు. తండ్రి వ్యవసాయం చేసే వారు. పుట్టినప్పటి నుంచే ఒక కన్ను కనిపించదు. మరో కన్ను కూడా 5వ తరగతిలో పూర్తిగా మసకబారింది. అంధత్వం తనను వేధిస్తుంటే.. తోటి పిల్లలు, ఇతరులు గుడ్డివాడు అంటూ చేస్తున్న అవ హేళన అతడిని మరింత బాధిం చాయి. ఈ క్రమంలో తల్లిదండ్రు లు రాజును హైదరాబాద్‌లోని దార్ బాష అంధత్వ పాఠశాలలో చేర్పిం చారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అక్కడ చదివాడు. పదో తరగతి పూర్తయిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగం పొందాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాడు. హైదరాబాద్ విద్యానగర్‌లోని వొకేషనల్ రిహాబిలేషన్ సెంటర్‌లో ట్రెయినింగ్ పూర్తి చేశాడు. ఇందులో నేర్చుకున్న కెయిన్ చైర్ అల్లికలతో ఎంతో కొంత సం పాదించుకుంటూ అందులోనే తల్లిదండ్రులకు కొంత డబ్బు పంపేవాడు. ఆ క్రమంలోనే హైదరాబాద్‌లోనే టెలిఫోన్ బూత్ పెట్టుకొని, అటు ఇం టర్, డిగ్రీ కూడా పూర్తి చేశాడు. అలా ప్రభుత్వం 2003లో ప్రత్యేక నియామకాల ద్వారా భర్తీ చేసిన ఉద్యోగాల్లో కుంట రాజు ఉద్యోగం పొందారు. సబ్ ఆర్డినేట్ ఉద్యోగం వచ్చింది. అతడికి ఉద్యోగం వచ్చిందని చెప్పినా ఎవరూ నమ్మలేదు ఏ హోటల్‌లో పని చేస్తున్నాడో అంటూ ఎగతాళి చేశారు. చివరకు తండ్రి కూడా నమ్మలేదు. కానీ నాటి వరంగల్ కలెక్టరేట్‌లో ఆడిట్ కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టు ఇచ్చేందుకు వెళ్లే సమయంలో తండ్రిని కూడా వెంట తీసుకెళ్లడంతో ఆయ నకు నమ్మకం కలిగింది.

చూపులేకపోయినా కార్యాలయంలోని ఎక్కడ ఏ ఫైలు ఇవ్వాలో కచ్చి తంగా ఇస్తూ విధులు నిర్వహించే రాజుకు అధికారుల నుంచి ప్రశంసలు అందుతూ వచ్చాయి. ఆ స్ఫూర్తితో ఆయన పదోన్నతులు పొందుతూ ఇప్పుడు సీనియర్ ఆడిటర్‌గా పని చేస్తున్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగం పొందిన రాజుకు వివాహం చేయాలని తల్లిదండ్రులు తలచారు. అయితే ఇందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు రాజు బంధువుల అమ్మా యితోనే వివాహం జరిగింది. వారికి ఓ కొడుకు ఉన్నారు. తన విజయం వెనుక తన కుటుంబం, భార్య ప్రోత్సాహం మరువలేనిదని రాజు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దివ్యాంగులకు చేయూతగా..

- పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం
- ఆర్థికాభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు
- విద్యార్థుల చదువుకు అండగా ఉపకార వేతనాలు
- వివాహ ప్రోత్సాహక బహుమతిగా రూ.లక్ష

హనుమకొండ సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల విద్య, ఆర్థికాభి వృద్ధి కోసం ప్రభుత్వం పలు విధాలుగా చేయూత అందిస్తోంది. జి ల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ఇతరత్రా సహ కార చర్యలు అమల్లో ఉన్నాయి. దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందుతున్నాయి. దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి సా ధించేందుకు స్వయం ఉపాధి రంగాల్లో ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తోంది. ఇందుకు గాను బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలను అం దిస్తోంది. డిసెంబరు 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నేపథ్యంలో వారి అభ్యున్నతికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఉపకార వేతనాలు, గురించి కథనం.

ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలు..

1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ లేదంటే ప్రభు త్వ గుర్తింపు పొందిన పాఠశాల్లోని చదివే దివ్యాంగ విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనములను ప్రభుత్వం కల్పిస్తోంది. తల్లి దండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50,000 లోపు ఉంటే వారి అర్హత లను బట్టి 1 నుంచి 5వ తరగతి వరకు చదివే దివ్యాంగ విద్యా ర్థులకు రూ.700, 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు వారికి రూ.వెయ్యి, తొమ్మిదో తరగతి నుంచి 10వ తరగతి వారికి రూ.1820 ఉపకార వేతనాలు పొందొచ్చు. ఈ మేరకు పూర్తి వివరాల కోసం కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాల్సి ఉంటుంది.

మానసిక దివ్యాంగులకు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంటు పొందని స్వచ్ఛంద సంస్థల్లోని బుద్ధి మాంద్యం విద్యార్థులకు సంవత్సరానికి రూ.వెయ్యి ఉపకార వేతనం ఉంటుంది. తల్లిదండ్రుల ఆదాయం రూ.లక్షన్నరకు మించకుండా ఉండాలి.



పోస్టు-మెట్రిక్ ఉపకార వేతనాలు..

ఇంటర్ ఆపై చదివే ఓసీ వర్గ దివ్యాంగ విద్యార్థులకు పోస్టు-మె ట్రిక్ ఉపకార వేతనాలను ప్రభుత్వం అందిస్తోంది.

స్వయం ఉపాధి కోసం

ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దివ్యాంగులకు ప్రభుత్వం చేయూతనందిస్తోంది. స్వయం ఉపాధి రంగాల్లో వారిని ప్రోత్స హిస్తూ ఆర్థికాభివృద్ధికి సహకరిస్తుంది. ఇందు కోసం సబ్సిడీ రుణాలను అందుబాటు లోకి తెచ్చింది. 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వయసులోని అంగ వైకల్య అభ్యర్థులకు బ్యాం కు ద్వారా ప్రభుత్వం రుణాలను కల్పిస్తోంది. దాదాపు 80శాతం వరకు రు ణ సబ్సిడీ ఉంది. రూ. 50 వేల రుణానికి వంద శాతం సబ్సిడీ లభిస్తుంది. కుటుంబ వార్షిక లక్షన్నర మించరాదు.

వివాహ ప్రోత్సాహక బహుమతి..

దివ్యాంగుల వివాహక ప్రోత్సాహక బహుమతి కింద ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేస్తోంది. ఎవరైనా సక లాంగులు.. దివ్యాంగులను వివాహం చేసుకుంటే వారికి ఈ బహుమతి అందుతుంది. ఇందు కోసం వివాహం చేసుకున్న ఒక సంవత్సరం లోపు ప్రో త్సాహక బహుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి.

సహకార సంస్థ ద్వారా వాహనాలు, పరికరాలు

అర్హులైన శారీరక వైకల్యం గల వారికి మూడు చక్రాల వాహనం, చంక కర్రలు, బ్యాటరీ వీల్ చైర్లు, బ్యాటరీ ట్రై-సైకిళ్లు, క్యాలీపర్స్, మోటరైజ్డ్ వాహనాలను ప్రభుత్వం అందిస్తోంది. మూగ, చెవిటి వైకల్యం గల వారికి శ్రవణ యంత్రాలు, 4జి స్మార్ట్ ఫోన్లు, అంధు లకు చేతి కర్రలు, డైజి ప్లేయర్లు, ఎంపీ 3ప్లేయర్లు, ల్యాప్‌టాప్స్ ఉచి తంగా అందుతాయి. ఇవి పొందాలంటే రూ.లక్షన్నరలోపు వార్షిక ఆదాయం మించకూడదు.

వసతి గృహాల నిర్వహణ

శారీరక దివ్యాంగుల కోసం వసతి గృహాల నిర్వహణ జిల్లా సంక్షే మ అధికారి ఆధ్వర్యంలో జరుగుతోంది. ప్రభుత్వ దివ్యాంగుల బాలు ర సదనం, ప్రభుత్వ దివ్యాంగుల బాలికల వసతి గృహాలు వసతిని కల్పిస్తున్నాయి.

ఉద్యోగ, ఉపాధి అవకాశాల మార్గం

దివ్యాంగులకు ప్రభుత్వ పరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లోని వివరాలను తెలియపరిచేందుకు ప్రభు త్వం ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. pwdjobportal.telangana పోర్టల్‌లో వివరాలను పొందు పరుస్తారు.

నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



పాడుతున్న శ్రవణ్‌కుమార్

శ్రవణానందం

- గాత్రంతో అలరిస్తున్న అంధుడు
- ఆదర్శంగా నిలుస్తున్న శ్రవణ్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తన మధురగానంతో ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాడు జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన అంధ గాయకుడు తిరునగరి శ్రవణ్‌కుమార్. పుట్టుకతోనే అంధుడైనా సినిమా, రేడియో పాటలతో తన గానంతో అలరిస్తున్నాడు. మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శ్రవణ్‌కుమార్ విజయ ప్రస్థానంపై కథనం..

స్టేషన్ ఘన్‌పూర్ విద్యానగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెచ్‌ఎం తిరునగరి నర్సింహస్వామికి నలుగురు కుమారులు. చిన్న కుమారుడు శ్రవణ్‌కుమార్ పుట్టుకతో అంధుడు. ఇంటిలోనే తల్లి నీలాదేవి వద్ద ఉంటూ బాల్యం నుంచే పాటలు వినడం, పాడడం అభ్యాసం చేశాడు.

1997లో సహాయకుని సహకారంతో పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణుడయ్యాడు. హన్మకొండ పల్లవి ఆర్కెస్ట్రాలో చేరిన ఆయన, ట్రూప్ మేనేజర్ చంద్రశేఖర్ ప్రోత్సాహంతో వరంగల్ ప్రభుత్వ విద్యారణ్య సంగీత కళాశాలలో డిప్లొమా కోర్సు పూర్తి చేశాడు. 1500 ప్రోగ్రాంలు ఇచ్చాడు. తన గానంతో అలరిస్తున్న 45ఏళ్ల శ్రవణ్‌కుమార్‌కు భార్య ఉంది. తాను నేర్చుకున్న గాత్ర సంగీతాన్ని పది మందికి నేర్పాలన్న లక్ష్యంతో ఏటా సెలవుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. వద్దనే ఉదయం సాయంత్రం శిక్షణ ఇస్తు దివ్యాంగులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఇప్పటి వరకు సుమారు 400 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

- 2000లో ఢిల్లీ ఆంధ్రాభవన్‌లో నిర్వహించిన జానపద సంగీత విభావరిలో జిల్లా నుంచి పాల్గొన్న ఒకే ఒక్కడు శ్రవణ్ కుమార్.
- 2005లో జెమినీ టీవీ వన్స్‌మోర్ కార్యక్రమంలో ప్రథమ స్థానం దక్కించుకున్నారు.
- టీటీడీ లక్ష గళ సంకీర్తనార్చనలో పాల్గొని ప్రశంసా పత్రం పొందారు.

శ్రవణ్ ప్రదర్శనల్లో ముఖ్యమైనవి

- ప్రపంచ ధ్వని అనుకరణ సామ్రాట్ నేరెళ్ల వేణుమాధవ్, సినీ గేయ రచయిత చంద్రబోస్, గాయకుడు కుంచె రఘు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.
- విద్యారణ్య మ్యూజిక్ డ్యాన్స్ కళాశాల, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించిన కళా పరిచయం ద్వారా 200 మందికి గాత్ర సంగీత శిక్షణ ఇచ్చారు.
- 2012 నుంచి శివునిపల్లి ప్రభుత్వ హైస్కూళ్లలో కాంట్రాక్ట్ మ్యూజిక్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

ఓరుగల్లు జూపార్కుకు
రెండు పెద్ద పులులు

- నాలుగు మూషిక జింకలు కూడా..
- హైదరాబాద్ నుంచి తీసుకొచ్చిన అధికారులు

రెడ్డికాలనీ/న్యూశాయంపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఓరుగల్లు జూపార్క్ అంటే ఓ ప్రత్యేకత ఉంది. హనుమకొండ హంటర్ రోడ్‌లో ఉన్న ఈ కాకతీయ జూలాజికల్ పార్కుకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు కరీంనగర్, ఖమ్మం జిల్లాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఈ క్రమంలో గతంలో ఉన్న జంతువులకు తోడు.. హైదరాబాద్‌లోని నెహ్రూ జులాజికల్ పార్కు నుంచి రెండు పెద్ద పులులను అధికారులు ఇక్కడకు తీసుకొచ్చారు. వీటితో పాటు మరో నాలుగు మూషిక జింకలు (మౌస్‌డీర్స్)ను కూడా తీసుకొచ్చారు. అదేవిధంగా ఓ అడవి దున్న, మరో రెండు జింకలను కూడా త్వరలో తీసుకురానున్నట్లు జూపార్కు అధికారులు వెల్లడించారు.

అయితే కొన్ని సంవత్సరాలుగా ఈ జూపార్కుకు పెద్దపులులు వస్తాయని చెబుతున్నప్పటికి కార్యాచరణకు నోచుకోలేదు. రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చొరవతో సోమవారం రెండు పెద్ద పులులు పార్కుకు చేరుకోవడంతో జంతుప్రేమికుల నిరీక్షణకు తెరపడినట్లు యిం ది. ఇప్పటికే జూపార్కులో పులులు ఉండ టానికి ఎన్‌క్లోజర్లు సైతం రెడీ అయ్యాయి.



సందర్శకులను ఆకట్టుకోనున్న మూషిక జింకలు

హైదరాబాద్ నెహ్రూ జులాజికల్ పార్కు నుంచి నాలుగు మూషిక జింకలను అటవీ శాఖ అధికారులు తీసుకొచ్చారు. జింకల జాతి లో అతి చిన్న ప్రాణి ఇది. రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్రంలో అంతరించిన ఈ మూషిక జింకల జాతిని సంరక్షించి సంతానోత్పత్తి పెం చేందుకు అటవీశాఖ చర్యలు తీసుకుంది. హైదరాబాద్‌లోని జూలో గత ఐదేళ్లలో 204 మూషిక జింకలను పెంచి వివిధ అటవీ ప్రాం తాల్లో వదిలిపెట్టారు.

ఇప్పుడు మన జూ పార్కుకు నాలుగు మూషిక జింకలు రావడంతో అవి జూపార్కు కు వచ్చే సందర్శకులను ఆకట్టు కోనున్నాయి.

స్పేస్ ట్యూటర్‌గా
శశాంక్

- రాష్ట్రం నుంచి ఎంపికైన తొలి స్పేస్ ట్యూటర్
- జేఎన్ఏఎఫ్ఏ యూనివర్సిటీ నుంచి ఆర్కిటెక్చర్‌లో పట్టా పొందిన శశాంక్
- దేశవ్యాప్తంగా స్పేస్ ట్యూటర్‌ను ఇటీవలే ఎంపిక చేసిన ఇస్రో
- వరంగల్‌కు చెందిన శశాంక్‌కు దక్కిన అరుదైన అవకాశం



వరంగల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వరంగల్‌కు చెందిన భూపతి శశాంక్‌కు అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణ తొలి ఇస్రో స్పేస్ ట్యూటర్‌గా ఎంపికయ్యారు. ఇటీవల దేశవ్యాప్తంగా అంతరిక్ష విద్యను ప్రోత్సాహించడానికి ఇస్రో స్పేస్ ట్యూటర్స్‌ను ఎం పిక చేసింది. రాష్ట్రం నుంచి హనుమకొండ పట్టణా నికి చెందిన ఆర్కిటెక్ట్ శశాంక్ ఎంపికయ్యారు. హైద రాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ) నుంచి ఇటీవలే ఆర్కిటెక్చర్ పట్టాను పొందారు. ప్రాచీన విజ్ఞానం, సమకాలీన సవాళ్లను ఎలా పరిష్కరించాలో అన్వే షించ డానికి ఏన్షియంట్ టెక్నాలజీస్ డిజైన్ రీసెర్చ్ ల్యాబ్‌ను ఏర్పా టు చేశారు. ఇది దక్షిణ భారతదేశంలోనే ఏకైక ల్యాబ్. ఈ ల్యాబ్ ద్వారా పురాతన నిర్మాణ ప్రదేశాలను అధ్యయనం చేయటం, వాటి నమునాలను రూపొందించటం వంటి వాటిని చేపట్టారు. ఈ నమూనాలు అంతరిక్ష పరిశోధనలు మరింత సమర్థవంతంగా చేసే లక్ష్యంతో భవిష్యత్ అంతరిక్ష మిషన్లలో ఏకీకృతం చేయడానికి తయారు చేశారు. శశాంక్ ప్రాజెక్టులో మాడ్యులర్ స్పేస్ క్రాఫ్ట్‌లు, తేలికైన, ధ్వంసమయ్యే వ్యోమగామి గృహాలు, వినూత్న ఉపగ్రహ నమూనాలు కూడా ఉన్నాయి. స్పేస్ రీసెర్చ్ ఆర్కిటెక్చర్ అనేది అరుదైన రంగంగా నిపుణులు పేర్కొంటున్నారు.

ప్రపంచవ్యాప్తంగా చాల తక్కువ మంది నిపుణులు ఉన్నారని, దేశంలో కేవలం రెండే కంపెనీలు ఉన్నాయని చెబుతున్నారు. ఇస్రో ట్యూటర్‌గా విద్యార్థులను ప్రోత్సాహించేందుకు శశాంక్ వర్క్‌షా పులు, సెమినార్‌లు నిర్వహించనున్నారు. చిన్నప్పటి నుంచి స్పేస్‌పై ఉన్న ఆసక్తితో ఆర్కిటెక్చర్ చేశానని శశాంక్ పేర్కొంటున్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు షురూ

ప్రారంభించిన కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి

వరంగల్ స్పోర్ట్స్, డిసెంబరు2:(ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వ ర్యంలో 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ -17 బాలి కల బాక్సింగ్ పోటీలు సందడిగా ప్రారంభమయ్యాయి. సోమవారం హనుమకొండ డీఎస్ఏ బాక్సింగ్‌హాల్లో ఏర్పా టు చేసిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయస్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశాభావం వ్య క్తం చేశారు. క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి పార్థ సారధి మాట్లాడుతూ...రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అండ ర్-17బాలికల బాక్సింగ్ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ఇక్కడ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 9 నుంచి 14 వరకు ఢిల్లీ నిర్వహించనున్న జాతీయస్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

అదే విధంగా మంగళవారం అండర్-19 బాలికలకు ఇదే వేదికగా బాక్సింగ్ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ బాధ్యులు స్వామి చరణ్, పీడీలు, పీఈటీలు. కోచ్‌లు పాల్గొన్నారు.



బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి

సర్కారు సొమ్ముతో.. మిల్లర్ల సోకు!

(5వ పేజీ తరువాయి)

తీసుకోకపోవడంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారుల్లో కొందరు మిల్లర్లతో కుమ్మక్కై అయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవటంలో జాప్యం చేస్తూ, మిల్లర్లు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేలా సహకరిస్తున్నారనే చర్చ జరుగుతోంది. దీంతో 16మంది మిల్లర్లలో ఇప్పటికే ఐదారుగురు మిల్లర్లు హైకోర్టు నుంచి స్టే అర్డర్ తెచ్చుకున్నారని, మరికొందరు అదే పనిలో హైదరాబాద్‌లో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. సుమారు రూ.92కోట్ల విలువైన ప్రభుత్వ బియ్యాన్ని మాయం చేసిన వారిపై చర్యలు లేకుండా అధికారులే దొడ్డిదారిన సహకరించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధులతో రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. అంతేకాకుండా డిఫాల్టర్‌గా గుర్తించిన మిల్లర్లు ఇతర చోట బినామీ పేరుతో మరో మిల్లును ప్రారంభించి సీఎంఆర్ కోసం ధాన్యాన్ని తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఏరియాలో సీఎంఆర్‌లకు పాల్పడి రూ.కోట్లు పోగేసిన ఓ వ్యాపారి క్రిమినల్ కేసు నమోదైంది. ఆ తరువాత రెండేళ్ల క్రితం ములుగు జిల్లాలో బినామీ పేరుతో మరో మిల్లును ఏర్పాటు చేసుకున్నారు. తాజాగా సీఎంఆర్‌లో అక్రమాలకు పాల్పడి సుమారు రూ.4కోట్లకు పైగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అధికారులు పెట్టే కేసులను అక్రమార్కులు తేలికగా తీసుకుంటున్నారనే అభిప్రాయాలున్నాయి. రెవెన్యూ రికవరీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో అక్రమార్కుల్లో గుబులు రేపింది. దీంతో ప్రజాప్రతినిధులతో అధికారులపై ఒత్తిడి తెస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

ముగిసిన కార్తీక వేడుకలు

- వైభవంగా గౌరీనక్త వ్రతం
- ఆరంభమైన మార్గశిర మాసం



గౌరీ నక్తం వేడుకల్లో పాల్గొన్న మహిళలు

హనుమకొండ కల్చరల్/వరంగల్ కల్చరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గత నెల రోజులుగా వైభ వంగా నిర్వహిస్తున్న కార్తీక మాస వేడుకలు సోమవారంతో ముగిసింది. మార్గశిర మాసం ప్రారంభమైంది. కార్తీకమాస వేడుకల్లో చివరి అంకంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై గౌరీ నక్త వ్రతాన్ని నిర్వహించారు. వేయిస్తంభాల రుద్రేశ్వరాలయ కల్యాణ మండపంలో ప్రత్యేక పీఠంపై 51 కిలోల పసుపుతో అమ్మవారిని గౌరిమాతగా తయారు చేశారు.

అనంతరం గౌరి పూజ చేసి సామూహికంగా లలితా సహస్ర పారాయణం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో నీరాజన మంత్రపుష్పం, అనంతరం భక్తులకు చిత్రాన్న ప్ర సాదాన్ని అందజేశారు. ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మణికంఠశర్మ, ప్రణవ్‌శర్మ వైదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరంగల్ కల్చరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ఆలయాల్లో సోమవారం కార్తీక మాస ముగింపు పూజలు నిర్వహించారు. చారిత్రక భద్రకాళి దేవాలయంలో శ్రీభద్రేశ్వరుడికి మహన్యాస పూర్వక నమక చమకములతో మహా రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం అర్ధనారీశ్వర రూపంలో అలంకరణ చేసి మంగళహారతులతో నివేదన చేశారు.

వందలాది మంది భక్తులు ఆలయానికి తరలి వచ్చి భద్రేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భరత, కూచిపూడి నాట్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయంలో దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ఈవో శేషు భారతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మార్గశిరం

చాంద్రమానం ప్రకారం మృగశిర నక్షత్రంతో కూడిన పౌర్ణమి చంద్రుడు ఉదయించే నెలను మార్గశిరగా పరిగణిస్తారు. కార్తీకం శివ విష్ణువులకు అనుకూలమైనదైతే ఈ మార్గశిర మాసం మహావిష్ణువుకు ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో ధనుర్మాస పర్వం ప్రారంభం కానుండడం విశేషం. అంతేగాక ఈ మాసంలో సుబ్రహ్మణ్య షష్టి, వైకుంఠ ఏకాదశి, గీత, దత్తాత్రేయ జయంతి లాంటి పవిత్ర వేడుకలు జరగడంతో పాటు ఈ నెల 15 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాస వేడుకలు వైష్ణవ ఆలయాల్లో ఆరంభం కానున్నాయి.

అర్ధనారీశ్వర అలంకరణలో భద్రేశ్వరుడు



గురుకులాలపై దుష్ప్రచారాన్ని మానుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్



హాస్టల్ విద్యార్థులతో రవిచందర్

ములుగు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గురుకులాలపై బీఆర్‌ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడాన్ని మానుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. సోమవారం ఆయన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో ములుగు మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ములుగులో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు చెందిన నాగజ్యోతి, రాకేష్‌రెడ్డిలు గురుకులం ప్రిన్సిపాల్‌తో అమర్యాదగా ప్రవర్తించారని, విద్యార్థులను ప్రేరేపించి వసతులు సరిగా లేవని చెప్పాలని ఒత్తిడి చేశారని అన్నారు. మంత్రి సీతక్క గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే జిల్లాలోని అన్ని గురుకులాల్లో పర్యటించి విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారని, ప్రస్తుతం మంత్రి సీతక్క సీఎం రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపి గురుకులాల్లో 40శాతం కాస్మెటిక్, డైట్‌చార్జీలు పెంచేలా కృషి చేశారని అన్నారు. గతంలో కంటే ఇప్పుడు కావాల్సిన సదుపాయాలు మెరుగుపడ్డాయని విద్యార్థులు సంతోషంగా చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకం కాంగ్రెస్ ప్రభుత్వంపైనా గానీ, మంత్రి సీతక్కపై గానీ బురదచల్లే ప్రయత్నం చేస్తే సహించేది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్‌ఖాన్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, నాయకులు జక్కుల రేవంత్, నల్లెల భరత్‌కుమార్, ఎల్లావుల అశోక్, శంకర్, పాల్గొన్నారు.

'భూపాలపల్లి'ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధిలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని నవాబుపేట శివారు ప్రధాన రహదారి నుంచి టేకుమట్ల వరకు మూడు చోట్ల కల్వర్టుల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలో రూ. 3.50 కోట్లతో హైలెవర్ వంతెనల నిర్మాణం, రూ.650 కోట్లతో జాతీయ రహదారులు, గణపురం మండల బుద్దారం నుంచి కొడవటంచ మీదుగా చిట్యాల మండలం చల్లగరిగ వరకు రూ. 60కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ. 5కోట్ల చొప్పున మంజూరుకు ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల సహాయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. అన్ని పురాతన దేవాలయాల్లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తా నన్నారు. కొడవటంచ, బుగులోనిగుట్ట, నాపాక ఆలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతానని అన్నారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు పిచ్చికూతలు మానుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు పులి తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య, రత్నాకర్‌రెడ్డి, చిలుకల రాయకొంరు, కుమార్, లక్ష్మణ్, అనీల్, వెంకటేశ్వర్లు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

ట్రాన్స్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌జెండర్ల కోసం జీజీహెచ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెం డెంట్ నవీన్‌కుమార్, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో మధుసూదన్, ట్రాన్స్‌జెండర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

మంగపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టిసారించి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్ రావు అన్నారు. మంగపేటలోని ఉన్నత పాఠశాలలో ఎంఈవో మేనక అధ్యక్షతన సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ పట్టణాల నుంచి పల్లెల వరకు మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్నాయని, వాటి పట్ల విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అనంతరం డ్రగ్స్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ లక్ష్మి, తిమ్మంపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం సత్యనారాయణ, జ్వాలా ట్రస్టు గౌరవ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులపై సత్వరమే స్పందించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి వచ్చే వినతులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. వాటిపై అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి వినతిని పరిశీలించాలన్నారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాల్నరు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సెక్షన్ అధికారులు

జిల్లాలోని కాటారం, రేగొండ మండలాల్లో 10 రోజుల పాటు పర్యటించిన కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులు కలెక్టర్ రాహుల్‌శర్మను కలిశారు. జిల్లా పర్యటన తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. జిల్లా యంత్రాంగం అందించిన సకారంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

న్యూస్ రీల్

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

ములుగు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి వినతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరగ్గా ఆయన స్వీకరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించిన వినతులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్, డీపీవో దేవరాజ్, సీపీవో ప్రకాష్, డీసీవో సర్దార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్, డీఏవో తేజోవతి, డీడబ్ల్యూవో శిరీష తదితరులు పాల్గొన్నారు.

పశుగణనకు రైతులు సహకరించాలి

టేకుమట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత పశుగణనకు సహకరించాలని మండల పశు ఆరోగ్య ఉపకేంద్రం పశుసంపద సహాయకుడు దాసరి శంకర్ రైతులను కోరారు. సోమవారం మండలంలోని రామక్రిష్టాపూర్(టి) గ్రామంలో పశుగణన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అఖిల భారత పశుగణనలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. సర్వే సమయంలో పశువులు కలిగిన రైతులు ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ నంబర్లతోపాటు పశువుల వివరాలు తెలిపాలన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

మొగుళ్లపల్లి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేదిలేదని స్థానిక ఎస్సై బి.అశోక్ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని రౌడీషీటర్లకు ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారు. రౌడీషీటర్ అంటూ ప్రజలను బెదిరింపులకు గురిచేసినా, అక్రమ వసూళ్లకు పాల్పడినా, అల్లర్లు, అలజడిలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు.

గ్రూప్-4 ఉద్యోగాలు సాధించిన కానిస్టేబుళ్లు

కాటారం, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): కాటారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు కానిస్టేబుల్స్ గ్రూప్-4 ఉద్యోగాలు సాధించారు. దాసరి నరేష్‌కు ట్రెజరీ, అకౌంట్స్ విభాగంలో, మిట్టపల్లి మిట్టపల్లి సాంబశివరావు మునిసిపల్‌శాఖలో ఉద్యోగం వచ్చింది.

రహదారికి మరమ్మతులు

కాటారం, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటారం-మంథని ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలకు సోమవారం మరమ్మతులు చేశారు. 'రహదారి గుంతలమయం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల కథనం ప్రచురితం కావడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. రోడ్డు విస్తరణ పనులు చేసి కాంట్రాక్ట్ సంస్థ ద్వారా గుంతలను సరిచేయించి కంకర పోయించారు. త్వరలోనే బీటీ వేస్తామని అధికారులు తెలిపారు.

మహాసభలను విజయవంతం చేయాలి: సీపీఎం

గోవిందరావుపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఏటూరునాగారం మండల కేంద్రంలో ఈ నెల 6, 7తేదీల్లో జరిగే సీపీఎం ములుగు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ పస్రా గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు పిలుపునిచ్చారు. మండలంలోని పస్రాలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి రాబోయేరోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు మహాసభలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గొంది రాజేష్, అంబాల మురళి, త్యాగం సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి పల్లపు రాజు, మంచోజు బ్రహ్మచారి, ముమ్మడి ఉపేంద్రచారి, జిట్టబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి సీఎం కప్ పోటీలు

భూపాలపల్లిటౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7, 8 తేదీలలో సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామస్థాయిలో ప్రారంభమవుతాయని జిల్లా స్పోర్ట్స్ ఇన్‌చార్జి అధికారి రఘు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7 నుంచి జనవరి 2 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మొదలుకొని జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు 36 ఈవెంట్లలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

తాడ్వాయి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడలను మండలంలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుమనవాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే 14నుంచి 36 ఏళ్లలోపువారు ఈ నెల 5 లోపు గ్రామపంచాయతీల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లాస్థాయిలో క్రీడలు నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ములుగు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా సోమవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ములుగులోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో గోపాల్‌రావు మాట్లాడుతూ వాయు కాలుష్యం, నీటికాలుష్యం, వ్యర్థాల నిర్వహణ చేపట్టడానికి చెట్లను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్‌కుమార్, వైద్యాధి కారులు పవన్‌కుమార్, రణధీర్, ఇన్‌చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు దుర్గారావు, పూర్ణ, సంపత్‌రావు, వంగేటి వెంకటేశ్వర్లు, భూపాల్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

భూపాలపల్లిటౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహిచిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో కాటారం మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థిని మేఘనకు ప్రథమ బహుమతి రాగా భూపాలపల్లి పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థి సాహిత్యకు ద్వితీయ బహుమతి దక్కింది. తృతీయ బహుమతిని కాటారంలోని ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థి మణిదీప్ అందుకున్నారు.

బొగ్గు ఉత్పత్తిని పెంచాలి : జీఎం రాజేశ్వర్‌రెడ్డి

కాకతీయఖని, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించేందుకు ఉద్యోగులు సహకరించాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. నవంబరులో 86శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించామని తెలిపారు. డిసెంబరులో 5.42 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాల్సి ఉందని పేర్కొన్నారు. యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు అన్ని విధిలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

మా పోరాటంతోనే బ్యాక్‌లాగ్ ప్రమోషన్స్

ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం

కాకతీయఖని, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పోరాటంతోనే బ్యాక్‌లాగ్ ప్రమోషన్స్ వచ్చాయని ఆ సంఘం భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడిపె చక్రపాణి అన్నారు. సోమవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు కారణాలతో సింగరేణి యాజమాన్యం ఎస్సీ బ్యాక్‌లాగ్ ప్రమోషన్లు ఇవ్వడంలో జాప్యం చేసిందన్నారు. దీంతో ఎస్సీ కమిషన్, సింగరేణి సీఎండీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించి యాజమాన్యం భూపాలపల్లి ఏరియాలో ఉన్న ఎస్సీ బ్యాక్‌లాగ్ ప్రమోషన్లను 55 మంది కార్మికులకు కల్పించిందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎంవీ.రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాలు

భూపాలపల్లి కృష్ణకాలనీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన భూపాలపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని గొల్లబుద్దారం గ్రామానికి చెందిన రవి ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి వస్తుండగా మార్గం మధ్యలో ఈ ఘటన జరిగింది. భూపాలపల్లి ప్రధాన రహదారి అధిక లోడుతో వెళ్లే వాహనాలతో పూర్తిగా గుంతలమయమై ఉండటం వల్ల బైక్ అదుపుతప్పి రవి కిందపడ్డాడు. దీంతో అతడికి గాయాలు కాగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మంగపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని మల్లూరు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సమీపంలోని వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని నన్నెబోయిన సాంబయ్య కుటుంబ సభ్యులంతా పనులకు వెళ్లారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల వారు మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేసిన ప్పటికీ అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న విలువైన వస్తువు లతోపాటు నగదు, బియ్యం, ఇతర సరుకులు పూర్తిగా కాలిపోయాయి. దీంతో కుటుంబసభ్యులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. సుమారు రూ.2లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు సాంబయ్య గోడు వెళ్లబోసుకున్నాడు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు విశ్వేశ్వర్‌రావు

ములుగు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందించాలిన తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్.విశ్వేశ్వ ర్‌రావు అన్నారు. ములుగు జిల్లాలోని వివిధ పాఠశాలలు, హాస్టళ్లను సోమవారం ఆయన సంద ర్శించారు. ముందుగా ఆయన వెంకటాపూర్‌లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల, జవహర్‌నగర్‌లోని కేజీబీవీ, ములుగు మండలంలోని బండారుపల్లి తెలంగాణ మోడల్‌స్కూల్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులకు వండిపెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రభు త్వం ప్రకటించిన మెనూ ఆధారంగా విద్యార్థులకు భోజనం అందించాలని, కూరగాయాలు, కిరాణా సరుకులు, వంటనూనె, పండ్లు, మిగతా భోజన సామగ్రి అంది ంచడంలో నాణ్యత ప్రమా ణాలు పాటించాలన్నారు. వంటగది, డైనింగ్ హాళ్లను పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశా లల పరిసరాలు, భోజన గది పరిసరాలు నీరు నిల్వ ఉండకుండా దోమలు, కీటకాలు సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, డీసీఈబీ కార్యదర్శి సూర్య నారాయణ, ఐటీడీఏ డీడీ పోచం, ఏసీ ఎంవో రవీందర్ తదితరులు ఉన్నారు.



బండారుపల్లి మోడల్ స్కూల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న విశ్వేశ్వర్‌రావు

రోడ్డుపై ధాన్యం.. ఆదమరిస్తే ప్రమాదం

● గతంలో ఇదే రహదారిపై ఒకరి మృతి

మహదేవపూర్ రూరల్, డిసెంబరు 2 : మండలంలోని ఎల్‌అండ్‌టీ రోడ్డుపై రైతులు ఆరబోసుకున్న ధాన్యం కుప్పలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఒకరిని చూసి మరొకరు బొమ్మాపూర్ నుంచి మొదలు మేడిగడ్డ బ్యారేజీ వరకు రోడ్డుపై ఓవైపు ధాన్యం ఆరబోస్తుండటంతో ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. పెద్దంపేట, పంకెన, అంబట్‌పల్లి ఇసుక క్వారీలకు లారీలు నిత్యం ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుండటంతో ధాన్యం కుప్పలు ఇబ్బందిగా ఉన్నాయి. గతంలో ఇదే మార్గంలో బెగ్లూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ప్రమాదానికి గురై మృతి చెందాడు. తాజాగా సర్వాయిపేటకు చెందిన ఓ వ్యక్తి వడ్లకుప్పను తప్పించబోయి ముళ్లపొద్దల్లో పడి గాయాలపాలయ్యాడు. నిత్యం వందల సంఖ్యలు లారీలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో ధాన్యం కుప్పలు ప్రమాదకరంగా మారుతున్నాయని పలువురు వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై ఆరబోసిన ధాన్యం కుప్పలు కొనోలు కేంద్రాల్లోకి తరలించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.



సూరారం సమీపంలో రోడ్డుపై ఉన్న ధాన్యం

ఇసుక మాఫియాకు షాక్

(5వ పేజీ తరువాయి)

వ్యవహరిస్తున్న కలెక్టర్ ద్వారా ఆమోదముద్ర వేయించుకుంటున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ తరహాలోనే ఇటీవల 30 ఫైళ్లను క్లియర్ చేయించుకున్నారని తెలుస్తోంది. అయితే.. రీచ్‌ల మధ్య కనీసం 500 మీటర్ల దూరం ఉండాలనే నిబంధన కూడా తుంగలోతొక్కి 250 మీటర్ల పరిధిలోనే ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అంతే కాకుండా 2022లో అప్పటి కలెక్టర్ రిజెక్ట్ చేసిన ఫైళ్లను కూడా ఇటీవల డీఎల్‌ఎస్‌ఈ సమావేశంలో అప్రూవల్ కోసం పెట్టి ప్రస్తుత కలెకర్‌ను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేశారని తెలుస్తోంది. ఈ అంశాలన్నింటినీ 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన నేపథ్యంలో గత నెల 28న జరిగిన మలి విడత సమావేశంలో అధికారులపై ములుగు కలెక్టర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొనేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.

రామప్పను సందర్శించిన విదేశీయులు

వెంకటాపూర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సోమవారం ఇంగ్లండ్ దేశానికి చెందిన మరియా, లీసా, ఇటలీకి చెందిన రికార్డోలు సందర్శించారు. ఈసందర్భంగా వారు రామలింగేశ్వరస్వామిని దర్శించుకోగా అర్చకులు హరీష్‌శర్మ, ఉమాశంకర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ శిల్పకళా సంపదను వీక్షించి చరిత్ర, విశిష్టత గురించి అసిస్టెంట్ టూరిజం ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్; గైడ్ విజయ్‌కుమార్ వివరించారు. అక్కడి నుంచి సరస్సు వద్దకు చేరుకుని బోటింగ్ చేశారు.

ఇరిగేషన్ ఈఈగా బసవ ప్రసాద్



భూపాలపల్లి కలెక్టరేట్, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి నియోజకవర్గ నీటిపారుదల శాఖ ఇన్‌చార్జి ఈఈగా బసవప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఈఈగా విధులు నిర్వర్తించిన వెంకటేశ్వర్లు ఆగస్టులో ఉద్యోగ విమరణ చేయడంతో భూపాలపల్లి, గణపురం మండలాలకు డీఈగా పనిచేస్తున్న బసవప్రసాద్‌కు ఇరిగేషన్ శాఖ ఇన్‌చార్జి ఈఈగా బాధ్యతలు అప్పగించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల కమిటీ ఎన్నిక

మంగపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలన్నగూడెం గ్రామానికి చెందిన కల్తి సత్యం, ఉపాధ్యక్షుడిగా నర్సింహాసాగర్‌కు చెందిన గుమ్మడి సారయ్య, ప్రధాన కార్యదర్శిగా దోమెడకు చెందిన తోలెం రామకృష్ణ, కోశాధికారిగా గడ్డం రూపేష్ కుమార్ తోపాటు పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు.

కలప తరలిస్తున్న వాహనం పట్టివేత

కాటారం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని బస్వాపూర్ సమీపంలో జిట్రేగి కలపను తరలిస్తున్న వాహనాన్ని ఆదివారం రాత్రి పట్టుకున్నట్లు పలిమెల ఎఫ్‌ఆర్వో నాగరాజు సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మాదారం అడవుల నుంచి జిట్రేగి దుంగలను వాహనంలో తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ఎఫ్‌ఆర్వోకు వచ్చింది. దీంతో ఆయన వెంటనే లెంకలగడ్డ సెక్షన్ అధికారి రాజేందర్, ఎఫ్‌బీవో అనిల్‌కు సమాచారం ఇచ్చి వాహనాన్ని పట్టుకోవాలని ఆదేశించారు. దీంతో అధికారులు, బేస్‌క్యాంప్ సిబ్బందిని వెంట తీసుకుని మాదారం వద్ద మాటు వేశారు. స్మగ్లర్లు వాహనాన్ని వేరే దారిలో తరలిస్తుండగా కాటారం, పెగడపల్లి రేంజ్ అధికారులకు సమాచారం అందించారు. వారు కూడా తమ సిబ్బందితో పలు చోట్ల మాటు వేయించారు. స్మగ్లర్లు పలు మార్గాల మీదుగా తప్పించుకుని వెళ్తుండగా చివరికి వాహనాన్ని బస్వాపూర్ వద్ద అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. సంఘటనా స్థలం వద్ద గొల్లబుద్ధారం, గొర్లవేడు గ్రామాలకు చెందిన ఇద్దరు ఉండగా వారిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం కాటారం పోలీస్‌స్టేషన్‌లో సేఫ్ కస్టడీ కోసం అప్పగించినట్లు ఎఫ్‌ఆర్వో తెలిపారు. సుమారు రూ.2.50 లక్షల విలువైన 24 జిట్రేగి దుంగలు ఉండగా కలప సహా వాహనాన్ని సీజ్ చేసి మహదేవపూర్ డిపోకు తరలించనట్లు వెల్లడించారు.



కలప దుంగల వాహనంతో ఫారెస్టు అధికారులు, సిబ్బంది

మధ్యాహ్న భోజన వర్కర్లను తొలగించడం సరికాదు

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

మంగపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికులు ఎన్నో ఏళ్లుగా పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని, కావాలని హెచ్‌ఎంలు, పాఠశాల కమిటీ చైర్మన్లు కుమ్మక్కై వారిని తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. సోమవారం ఆయన మండలకేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తుంటే మెనూ ప్రకారం అందించడంలేదని అధికారులు, చైర్మన్లు ఆరోపణలు చేయడం సరైందికాదని అన్నారు. చాలా నెలలుగా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఇలాంటి పద్ధతులు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షురాలు ఎమ్డీ.పర్వీన్, మధ్యాహ్న భోజన కార్మికులు ఉమ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో మహిళా మృతదేహం లభ్యం

మహదేవపూర్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : మహదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమ గోదావరిలో సోమవారం ఓ మహిళా మృతదేహం లభ్యమైంది. కాళేశ్వరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లికి చెందిన బొడ్డు సమ్మక్క(50) మానసిక స్థితి బాగాలేదు. ఈ క్రమంలో గతనెల 27 ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. మంగళవారం గోదావరిలో ఆమె మృతదేహం లభ్యమైంది.

వైద్య విద్యార్థినికి పుస్తకాల వితరణ

ములుగు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ములుగు ప్రభుత్వ వైద్యకళాశాల అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పూజారి కిశోర్ పెద్దమనసు చాటుకున్నారు. కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న భూక్య కవిత అనే నిరుపేద గిరిజన విద్యార్థినికి రూ.10వేల విలువైన మెడిసిన్ పుస్తకాలను సోమవారం అందజేశారు.